క్లుప్తంగా

నూతన కార్యవర్గం ఎన్నిక



ఆర్మూర్‌టౌన్‌: పట్టణంలోని మహాలక్ష్మి మందిరంలో గురువారం ఆర్మూర్ డిపో విశ్రాంత ఉద్యోగుల కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా ఫతేపూర్ రాములు, కార్యదర్శిగా రాంచందర్, కోశాధికారులుగా ఉమాకాంత్, నారాయణ, మల్లయ్య, రామాగౌడ్, గంగాధర్, సత్తర్, భూమయ్య, దేవరాజ్ ఎన్నికయ్యారు. అలాగే స్టేట్ సెక్రటరీగా ఎంసీ గంగాధర్‌ను ఎన్నుకున్నారు.

పిల్లల వైద్యుల సంఘం..

ఆర్మూర్‌టౌన్‌: పట్టణంలోని ఐఎంఏ కార్యలయంలో ఇందూర్ పిల్లల వైద్యుల సంఘం నూతన కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా డాక్టర్ రాజు, ప్రధాన కార్యదర్శిగా డాక్టర్ బావేష్, కోశాధికారిగా సీహెచ్ శ్రీకాంత్‌లు ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా డాక్టర్ రాజు మాట్లాడుతూ.. జిల్లాలో పిల్లలకు మరింత అధునాతన, మెరుగైన వైద్య సేవలు అందిస్తామన్నారు. కార్యక్రమంలో సీనియర్ వైద్యులు రవీందర్‌రెడ్డి, శివారజ్, సుధీర్ తదితరులు పాల్గొన్నారు.

శ్రీ చైతన్య విద్యార్థుల ప్రతిభ



ఆర్మూర్‌టౌన్‌: పట్టణంలోని శ్రీ చైతన్య పాఠశాల విద్యార్థులు జాతీయ స్థాయిలో నిర్వహించిన నాలెడ్జ్ అసెస్మెంట్ టెస్ట్‌లో అద్భుతమైన ప్రతిభ కనబరిచారని పాఠశాల ప్రిన్సిపాల్ ముత్తు పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఏడో తరగతి విద్యార్థులు స్లోకేష్, బాస రిషివర్ధన్ రూ.1000 నగదు బహుమతితో పాటు మెడల్, సర్టిఫికేట్‌ను, వాస శ్రీ.నక్షత్ర, అభిరామ్, రానేష్‌లు మెడల్, సర్టిఫికేట్ పొందారన్నారు. అనంతరం పాఠశాల డీజీఎం లక్ష్మణ్ రావు, ఆర్ఐ రాజు, కో–ఆర్డినేటర్ నరేందర్, డీన్ సంతోష్‌లు విద్యార్థులను అభినందించారు.

వేంకటేశ్వర స్వామి మాలధారణ



బాల్కొండ: ముప్కాల్ మండలం వేంపల్లిలో గురువారం వేంకటేశ్వర స్వామి ఆలయంలో స్థానిక భక్తులు 16 మంది వెంకటేశ్వరుడి మాలధారణ చేపట్టారు. ఈ సందర్భంగా ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. 11 రోజుల పాటు నియమ నిష్టలతో ఆలయంలో పూజలు నిర్వహిస్తామని భక్తులు తెలిపారు. వేంకటేశ్వరుని నామస్మరణతో ఆలయ ప్రాంగణం మారుమ్రోగింది.

క్యాలెండర్ ఆవిష్కరణ



బాల్కొండ: ముప్కాల్ మండల కేంద్రంలో పూసల చైతన్య వేదిక ఆధ్వర్యంలో ముద్రించిన నూతన సంవత్సర క్యాలెండర్లను గురువారం బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు ముస్కు భూమేశ్వర్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఐక్యమత్యంగా ముందుకు సాగాలన్నారు. కార్యక్రమంలో వేదిక నాయకులు శ్రీధర్, ప్రకాశ్, సత్యనారాయణ, బీఆర్ఎస్ నాయకులు శ్రీనివాస్‌గౌడ్, గైని మణి, రాజేశ్వర్ పాల్గొన్నారు.

‘దరఖాస్తులు బల్దియాలో అందజేయాలి’

బోధన్‌టౌన్(బోధన్): తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం మైనారిటీ కార్పొరేషన్ ద్వారా నిరుద్యోగ యువతీ యువకులకు అందించే రుణాలను మీ–సేవలో దరఖాస్తు చేసుకున్న వారు ఈ నెల 21న బల్దియా కార్యాలయంలో అందించాలని మున్సిపల్ కమిషనర్ ఖమర్ హైమద్ కోరారు. ఈ మేరకు గురువారం ఓ ప్రకటన చేశారు. రుణాల కోసం దరఖాస్తు చేసుకున్న వారు 21న సాయంత్రం 5 గంటల లోపు బల్దియా కార్యాలయంలో హార్డ్ కాపీని అందజేయాలని సూచించారు.

శివాజీ జయంతి లోపు విగ్రహాన్ని ఆవిష్కరిస్తాం

బోధన్‌టౌన్(బోధన్): పట్టణంలోని అంబేడ్కర్ చౌరస్తాలో ఏర్పాటు చేసిన శివాజీ విగ్రహాన్ని ఆయన జయంతి లోపు వైభవంగా ఆవిష్కరిస్తామని ఎమ్మెల్యే మహ్మద్ షకీల్ స్పష్టం చేశారు. శివసేన పార్టీ నాయకులు గోపి కిషన్ తెప్పించిన విగ్రహాన్ని, కొన్ని కారణాల వల్ల విగ్రహావిష్కరణ నిలిచి పోయిందని, ఆర్డీవో, ఏసీపీల ఆధ్వర్యంలో శాంతి కమిటీ సమావేశం ఏర్పాటు చేస్తామన్నారు. అందరితో మాట్లాడి శాంతి యుత వాతావరణంలో విగ్రహ ఆవిష్కరణ చేస్తామని పేర్కొన్నారు.

కంటి వెలుగు ప్రారంభం

తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న కంటి వెలుగు కార్యక్రమాన్ని ఆయా గ్రామాలు, పట్టణాల్లో గురువారం స్థానిక ప్రజాప్రతినిధులు ప్రారంభించారు. అనంత రం శిబిరాలలో ఏర్పాట్లను పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు. కంటి పరీక్షలు చేయించుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. 18 ఏళ్లు నిండిన వారు ఆధార్ కార్డుతో వచ్చి కంటి పరీక్షలు చేయించుకోవాలని సూచించారు. అవసరమున్న వారికి ఉచితంగా మందులు, కంటి అద్దాలు అందజేస్తారని తెలిపారు. 100 రోజుల పాటు కార్యక్రమం కొనసాగుతుందన్నారు. – సాక్షి నెట్‌వర్క్



ఆర్మూర్ పట్టణంలో కంటి అద్దాలను అందజేస్తున్న మున్సిపల్ చైర్‌పర్సన్ పండిత్ వినీత



ఆచన్‌పల్లిలో కంటి పరీక్షల అనంతరం మున్సిపల్ చైర్ పర్సన్‌కు పత్రాన్ని అందజేస్తున్న వైద్యులు



రెంజల్‌లో శిబిరాన్ని ప్రారంభిస్తున్న ఎంపీపీ రజని



బొంకన్‌పల్లిలో.. జెడ్పీ చైర్మన్ విఠల్‌రావు



కమ్మర్‌పల్లి మండల కేంద్రంలో.. ఎంపీపీ గౌతమి



పడగల్‌లో ..



మోస్రాలో.. ఎంపీపీ పిట్ల ఉమ



రుద్రూర్‌లో.. ఎంపీపీ అక్కపల్లి సుజాత



కోటగిరిలో .. జెడ్పీటీసీ శంకర్ పటేల్



పోచంపాడ్‌లో కళ్లద్దాల పంపిణీ



మచ్చర్ల గ్రామంలో కంటి వెలుగు కార్యక్రమాన్ని ప్రారంభిస్తున్న ఆర్డీవో శ్రీనివాసులు



భీమ్‌గల్‌లో పరిశీలిస్తున్న డీఈవో దుర్గా ప్రసాద్



సాలూరలో కంటి పరీక్షలు చేయించుకుంటున్న ఎంపీపీ బుద్దె సావిత్రి



నవీపేటలో .. ఎంపీపీ శ్రీనివాస్



ఎడపల్లిలో.. జెడ్పీ వైస్ చైర్‌పర్సన్ రజిత యాదవ్



బాల్కొండ మండల కేంద్రంలో..

ఉదయం పూట నల్లా నీళ్లు ఇవ్వాలి

బోధన్‌: మున్సిపల్ 11వ వార్డులో నల్లా నీళ్లు ఉదయం పూట ఇవ్వాలని కోరుతూ గురువారం పట్టణ కేంద్రంలోని మున్సిపల్ ఆఫీసు ఎదుట పీవోడబ్ల్యూ(ప్రగతిశీల మహిళా సంఘం) పట్టణ శాఖ ఆధ్వర్యంలో మహిళలు నిరసన వ్యక్తం చేశారు. అనంతరం మున్సిపల్ అధికారికి వినతి పత్రం అందించారు. ఈ సందర్భంగా పీవోడబ్ల్యూ పట్టణ అధ్యక్షురాలు నాగమణి మాట్లాడుతూ.. ఈ వార్డులో ఉదయం 7 నుంచి 8 గంటల సమయంలో నల్లా నీళ్లు ఇవ్వకుండా ఉదయం 11 నుంచి మధ్యాహ్నం 12 గంటల మధ్యలో నీళ్లు సరఫరా చేస్తున్నారని, ఈ కారణంగా దినసరి కూలీలు, గృహిణులు తీవ్ర ఇబ్బందులకు గురి అవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ విషయం మున్సిపల్ అధికారులకు పలు మార్లు విన్నవించినా పట్టించుకోవడం లేదని పేర్కొన్నారు.



నిరసన తెలుపుతున్న మహిళలు, నాయకులు

ఎమ్మెల్యేపై నిరాధార ఆరోపణలు సరికాదు

రెంజల్(బోధన్): బోధన్ ఎమ్మెల్యే షకీల్‌పై తప్పుడు ఆరోపణలు సరికాదని మండల బీఆర్ఎస్ నాయకులు అన్నారు. రెంజల్‌లో గురువారం సమావేశం ఏర్పాటు చేసి కాంగ్రెస్, బీజేపీ నాయకుల తీరును దుయ్యబట్టారు. మాజీ మంత్రి సుదర్శన్‌రెడ్డి తన అనుచరులతో కుట్రపూరితంగా వ్యవహరిస్తున్నారని ఆరోపించారు. రాజకీయాలకు అతీతంగా నియోజకవర్గంలో అభివృద్ధి పనులు ఎమ్మెల్యే చేపడుతున్నారని పేర్కొన్నారు. వ్యాపారానికి, రాజకీయాలకు సంబంధం లేకుండా పని చేస్తున్న ఎమ్మెల్యేపై నిందలు వేయడం పద్ధతి కాదన్నారు. జిల్లా అధికారులు ఎమ్మెల్యేకు చెందిన రైస్‌మిల్‌లో అక్రమాలు జరగలేదని క్లీన్‌చిట్ ఇచ్చారని వివరించారు. రాజకీయంగా లబ్ధిపొందేందుకు చేస్తున్న కుట్రలను ప్రజలు వ్యతిరేకిస్తారని అన్నారు. మండల పార్టీ అధ్యక్షుడు భూంరెడ్డి, సాటాపూర్ సర్పంచ్ ఎఖార్‌పాష, తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న బీఆర్ఎస్ నాయకులు

కొనసాగుతున్న రిలే నిరాహార దీక్షలు



బోధన్‌లో కోర్టు ఎదుట దీక్షలో కూర్చున్న న్యాయవాదులు

బోధన్‌: ప్రత్యేక జిల్లా ఏర్పాటు డిమాండ్‌తో బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో స్థానిక కోర్టు ఎదుట న్యాయవాదులు చేపట్టిన రిలే నిరాహార దీక్షలు గురువారం నాటికి 32వ రోజుకు చేరాయి. దీక్షలో అసోసియేషన్ ప్రెసిడెంట్ ఎం.గంగారెడ్డి, న్యాయవాదులు సయ్యద్ అఫ్సర్ పాషా, సోహెల్, న్యాయవాది, గుమస్తాల సంఘ సభ్యుడు జమీర్ ఖాన్, విద్యార్థి జేఏసీ ప్రతినిధి శివకుమార్‌లు కూర్చున్నారు. సీనియర్ న్యాయవాది సీహెచ్‌వీ హన్మంత్ రావు దీక్షలను ప్రారంభించారు. పలువురు పట్టణ ప్రముఖులు, రైతు నాయకులు దీక్షా శిబిరాన్ని సందర్శించి సంఘీభావం తెలిపారు.

డబుల్ బెడ్‌రూం లబ్ధిదారుల ఎంపిక



వేల్పూర్: మండల కేంద్రంలో గురువారం డ్రా ద్వారా డబుల్ బెడ్ రూం ఇళ్ల లబ్ధిదారులను ఎంపిక చేశారు. అధికారులు, ప్రజాప్రతినిధుల సమక్షంలో స్థానిక రైతు వేదికలో డ్రా పద్ధతిలో 22 మంది లబ్ధిదారులను ఎంపిక చేశారు. కార్యక్రమంలో తహసీల్దార్ రాజేందర్, సర్పంచ్ తీగల రాధా మోహన్, ఉప సర్పంచ్ పిట్ల సత్యం ఎంపీటీసీ మొండి మహేష్, లబ్ధిదారులు పాల్గొన్నారు.

కల్యాణ లక్ష్మి చెక్కుల పంపిణీ



మాక్లూర్: అడవి మామిడిపల్లిలో గురువారం లబ్ధిదారులకు కల్యాణ లక్ష్మి, సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను సర్పంచ్ చింత మల్లారెడ్డి పంపిణీ చేశారు. గ్రామానికి చెందిన గోదావరికి కల్యాణ లక్ష్మి చెక్కును , మోతే రాజేశ్వర్, రాణిలకు సీఎం ఆర్ఎఫ్ చెక్కులను అందజేశారు. ఈ సందర్భంగా లబ్ధిదారులు ముఖ్యమంత్రి కేసీఆర్, ఎమ్మెల్యే జీవన్‌రెడ్డిలకు కృతజ్ఞతలు తెలిపారు.

ఉచిత వైద్య శిబిరం



బాల్కొండ: ముప్కాల్ మండలం రెంజర్ల గ్రామంలో ఐసీఐసీఐ ఫౌండేషన్ ఆధ్వర్యంలో గురువారం ఉచిత కంటి వైద్య శిబిరం నిర్వహించారు. శిబిరాన్ని ముప్కాల్ వైస్ ఎంపీపీ ఆకుల చిన్న రాజన్న ప్రారంభించారు. 180 మందికి కంటి పరీక్షలు నిర్వహించిఉచితంగా కంటి అద్దాలను అందించారు. కార్యక్రమంలో ఉప సర్పంచ్ మగ్గిడి మోహన్‌రెడ్డి, ఐసీఐసీఐ ఫౌండేషన్ ప్రతినిధి అఖిల, గ్రామస్తులు పాల్గొన్నారు.

తెలంగాణ పథకాలు దేశానికే ఆదర్శం

- ఎమ్మెల్యే మహ్మద్ షకీల్

బోధన్‌టౌన్(బోధన్): తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు దేశానికే ఆదర్శమని ఎమ్మెల్యే మహ్మద్ షకీల్ వ్యాఖ్యానించారు. గురువారం కంటి వెలుగు రెండోవిడత కార్యక్రమాన్ని పట్టణంలోని 14వార్డులోని మార్కెట్ యార్డులో, 18, 37 వార్డుల్లో ఏర్పాటు చేసిన కంటి వెలుగు కేంద్రాలను ఎమ్మెల్యే ప్రారంభించారు. అనంతరం కంటి పరీక్షలు చేయించుకున్నారు. పరీక్షలు ఏవిధంగా చేస్తారు. ఏయే చికిత్సలు చేస్తారని వైద్యులను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడారు. ప్రజా సంక్షేమంతో పాటు వారి ఆరోగ్యమే ముఖ్యంగా ప్రభుత్వం ముందుకు పోతుందని, నిరుపేదలు అనేక మంది కంటి సమస్యలతో బాధపడుతున్నారని వారి అండగా నిలిచి ఆదుకోవడానికే ఈ కార్యక్రమాన్ని అమలు చేస్తున్నారని పేర్కొన్నారు. ముఖ్యంగా వృద్ధులు ఈ శిబిరాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. కార్యక్రమంలో కమిషనర్ ఖమర్ హైమద్, తహసీల్దార్ వరప్రసాద్, పట్టణ అధ్యక్షులు రవీందర్ యాదవ్, మున్సిపల్ ఫ్లోర్ లీడర్ రాధాకృష్ణ, కౌన్సిలర్లు నాగవర్ధిని, గంగారాం , అబ్దుల్లా, దూప్‌సింగ్, తదితరులు పాల్గొన్నారు.



కంటి పరీక్షల గురించి వైద్యులను అడిగి తెలుసుకుంటున్న ఎమ్మెల్యే షకీల్

క్రికెట్ టోర్నీ విజేత ‘ఎస్ఎస్ఎఫ్ బోధన్’



విజేత ఎస్ఎస్ఎఫ్ బోధన్ జట్టుతో స్థానిక ప్రజాప్రతినిధులు, నిర్వాహకులు

ఎడపల్లి(బోధన్): జాన్కంపేట్‌లో 15 రోజులుగా జరుగుతున్న మన ఊరు– మన ఎమ్మెల్యే క్రికెట్ టోర్నమెంట్ గురువారం ముగిసింది. ఫైనల్‌లో ఎస్ఎస్ఎఫ్ బోధన్, గుజరాత్ టైటన్స్ తలపడగా ఎస్ఎస్ఎఫ్ బోధన్ విజేతగా నిలిచింది. విజేతగా నిలిచిన ఎస్ఎస్ఎఫ్ బోధన్ టీమ్‌కు స్థానిక సర్పంచ్ సాయిలు, రూ.9999 నగదు బహుమతి అందజేశారు. అలాగే రన్నర్ గుజరాత్ టైటన్స్‌కి ఉపసర్పంచ్ విజయ్‌కుమార్ చేతుల మీదుగా రూ.5555 నగదును అందించారు. కార్యక్రమంలో ఎంపీటీసీ మంద సంజీవ్ , ఉప సర్పంచ్ వెల్మాల విజయ్ కుమార్, సహకార సంఘం అధ్యక్షుడు మిద్ద నరేందర్, బీఆర్ఎస్ పార్టీ గ్రామ అధ్యక్షులు మాజిద్, తదితరులు పాల్గొన్నారు.

బాలికా విద్యను ప్రోత్సహించాలి

రుద్రూర్: బాలికల బంగారు భవిష్యత్తుకు ఉన్నత విద్యావంతులను చేయాలని ఐసీడీఎస్ సూపర్‌వైజర్ మమత అన్నారు. మోస్రా మండల కేంద్రంలో బేటీ బచావో.. బేటీ పడావో వారోత్సవాల్లో భాగంగా అంగన్‌వాడీ చిన్నారుల తల్లితండ్రుల సమావేశాన్ని గురువారం ఏర్పాటు చేశారు. సూపర్‌వైజర్ మాట్లాడుతూ...ఆడపిల్లలపై జరిగే అఘాయిత్యాలు, అక్రమ రవాణ గురించి అవగాహన కల్పించారు. బాల్య వివాహాలు చేయవద్దని, మగ పిల్లలతో సమానంగా పెంచాలని సూచించారు. తల్లులతో ప్రతిజ్ఞ చేయించారు. సమావేశంలో అంగన్‌వాడీ టీచర్లు, చిన్నారుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న ఐసీడీఎస్ సూపర్‌వైజర్ మమత

పంటల నమోదు పక్కాగా ఉండాలి

బాల్కొండ: పంటల సాగు వివరాల నమోదు పక్కాగా ఉండాలని జిల్లా వ్యవసాయ శాఖాధికారి తిరుమల ప్రసాద్ అన్నారు. గురువారం మెండోరా మండలం వెల్కటూర్‌లో పంటల నమోదును పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. పంటల నమోదులో తప్పులు ఉండొద్దన్నారు. పంటల డిమాండ్, ధరల పై మార్కెటింగ్ ప్రణాళిక తయారు చేయటానికి పంటల నమోదు ఉపయోగపడుతుందన్నారు. రైతులు వ్యవసాయ విస్తర్ణ అధికారులకు సహకరించాలని కోరారు. అనంతరం రైతు వేదికను పరిశీలించారు. ఆయన వెంట వ్యవసాయ అధికారి రాజుకుమార్ ఉన్నారు.



వెల్కటూర్‌లో రైతు వేదిక వద్ద అధికారులు

ప్రభుత్వ పథకాల అమలు, పనితీరుపై అధ్యయనం



పరిశీలిస్తున్న కేంద్ర కమిటీ సభ్యుడు గంగప్ప

బోధన్‌రూరల్(బోధన్): మండలంలోని నాగన్‌పల్లి, సాలంపాడ్, మావందికుర్దు, ఊట్‌పల్లి గ్రామాలను గురువారం జాతీయ స్థాయి మానిటరింగ్ టీమ్ సభ్యులు గంగప్ప సందర్శించారు. ఈ సందర్భంగా ఆయా గ్రామాల్లో ఉపాధి హామీ పథకం ద్వారా జరిగిన పనులు, మహిళ సంఘాల పనితీరు, పింఛన్ల పంపిణీ, పలు ప్రభుత్వ పథకాల అమలు, పర్యవేక్షణ అంశాలపై అధ్యయనం చేశారు. ఏపీడీ మధుసూదన్, ఎంపీడీవో మధుకర్ ఉన్నారు.

సీసీ డ్రెయినేజీ నిర్మాణ పనులు ప్రారంభం

రెంజల్(బోధన్): దూపల్లిలో గురువారం సీసీ డ్రైనేజి నిర్మాణ పనులను స్థానిక సర్పంచ్ సాయరెడ్డి ప్రారంభించారు. 15వ ఆర్థిక సంఘం నిధుల నుంచి రూ. 3.50 లక్షలతో అవసరమైన కాలనీల్లో డ్రెయినేజీల నిర్మాణం చేపడుతున్నట్లు వివరించారు. కార్యక్రమంలో ఎంపీటీసీ మొగులబాయి, ఉప సర్పంచ్ సాయిలు, వార్డు సభ్యులు, గ్రామపెద్దలు, కార్యదర్శి పాల్గొన్నారు.



పనులను ప్రారంభిస్తున్న సర్పంచ్ సాయరెడ్డి